
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శనివారం | 7 జూన్ 2025
పేజీలు 8









# బాబు గారు...
# కోవర్టుల సంగతి చూడరూ!

* పనికంటే పెత్తనం కోసమే ఆరాటమా....
* కోవర్టులకు బుద్ధి చెప్తాం అని చెప్పిన ముఖ్యమంత్రి మాట నెరవేరేనా!
* కోవర్టులంటే పార్టీకి ఖర్చు పెట్టేవారా.. పార్టీని అడ్డం పెట్టుకొని సంపాదించేవారా?
* కోవర్టుల సంగతి పార్టీ కే ఎరుక,,,,

**రాజంపేట టిడిపిలో కోవర్టులు ఎవరో,,,**




కోవర్ట్,, కోవర్ట్ ,,,కోవర్ట్ ఇప్పుడు ఎక్కడ చూసినా కోర్టులో ముద్దాయిని పిలిచినట్లు పదేపదే ఈ పదం నాయకులు పలుకుతున్నారు. ఇటీవల సాక్షాత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా భరతం పడతాం, వారికి సరైన గుణపాఠం చెప్తాం, నిజమైన నాయకులకు కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. ఇంతకీ ఈ కోవేట్ అనే పదానికి సరైన నిర్వచనం ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. మరి కోవర్ట్ అంటే సొంత ఇంట్లో వారిని ఇబ్బంది పెట్టడమా, లేక బయట నుండి పార్టీలో చేరి ఇబ్బందులు పెట్టడమా, లేక పార్టీలోనే ఉంటూ అవతల పార్టీకి సహకరించడమా అనేది ఇప్పుడు అర్థం కాదు పరిస్థితిగా మిగతా 2లో







# ఉమ్మడి కడప జిల్లా జేశాప్ జట్టు విజయం సాధించడం గర్వకారణం

2లో



# జర్నలిస్ట్ లకు క్రీడలు ఎంతో అవసరం

-కడప జే శాప్ క్రీడాకారులను అభినందించిన టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

-క్రీడాకారులకు అండగా ఉంటానని హామీ

**రాజంపేట,మేజర్ న్యూస్:**నిత్యం ఎంతో వత్తిడిలో వార్తా సేకరణలు చేస్తూ, అందరికీ వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులకు క్రీడలు ఎంతో అవసరం అని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు ఇటీవల గుంటూరులో మిగతా 2లో



# బాబు గారు,,, కోవర్టుల సంగతి చూడరూ!

**(మొదటి పేజీ తరువాయి)ఏర్పడింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కోవర్టులు పై అధిష్టానం దృష్టి సారించడంతో అతి త్వరలోనే ఈ కోవర్టులో లేక కోతి చేష్టలో చేస్తున్న వారికి మాత్రం పార్టీ లో పంగనామాలు తప్పవని చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి ఈ కోవర్టుల సంగతేంటో త్వరలోనే తెలియనుంది.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడలేదని భ్రమలో ఉన్నట్లు ప్రస్తుతం కొందరు నాయకులు తాము పచ్చ కండువా కప్పుకున్నాం, కావున తాము ఏమి చేస్తున్నా చెల్లుబాటుతోందని బ్రహ్మ పడుతున్న నాయకులకు అధిష్టానం అతి త్వరలోనే గట్టి షాక్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ నాయకుడు పార్టీ కోసం పనిచేస్తున్నారు, ఏ నాయకుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు, ఏ నాయకుడు పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తున్నారు, ఏ నాయకుడు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు, ఏ నాయకుడు కార్యకర్తలను గాలికి వదిలేశారు, ఏ నాయకుడు కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉన్నారు, ఏ నాయకుడు ప్రతిపక్ష పార్టీలతో లోపాయి కార్య ఒప్పందాలతో ముందుకు వెళ్తున్నారు, ఏ నాయకుడు సొంత పార్టీని ఇబ్బందులు పాలు చేసేలా వ్యవహరిస్తున్నారు అని ప్రతి ఒక్క అంశాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం చాలా డేగ కన్నుతో గమనిస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి టిడిపిలో ఉంటూ వైసిపికి అనుకూలంగా, వారికి మేలు జరిగేలా వ్యవహరిస్తున్న కోవర్టులకు సరైన బుద్ధి చెబుతామని చెప్పడం చూస్తుంటే అధిష్టానం వద్ద కూడా పార్టీ పటిష్టతకు, పార్టీ కార్యక్రమాలకు అడ్డు తగులుతూ, పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారి జాబితా ఉందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరి అధిష్టానానికి అన్ని విషయాలు తెలిసిన పరిస్థితుల్లో కూడా మరి రాజంపేట టిడిపిలో కోవర్టులు ఎవరో, కార్యకర్తలకు అండగా నిలుస్తున్నది ఎవరో కూడా అధిష్టానం వద్ద స్పష్టమైన సమాచారం ఉంటుందనే విషయాన్ని మరిచిపోయి కొందరు మాత్రం నేటికీ కోవర్టు రాజకీయాలు చేస్తూ తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించడం చూస్తుంటే రానున్న రోజుల్లో ఎవరు కోవర్టులో తేలే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### ఫ్యాన్ కింద సేద తీరుతున్న సైకిల్ వీరులు ఎవరో?

ఫ్యాన్ కింద సేద తీరుతూ సైకిల్ తొక్కుతున్న కొంతమంది నాయకుల చిట్టా అధిష్టానం వద్ద ఉండడంతో రాజంపేట నియోజకవర్గంలో అలాంటి నాయకులకు మొండి చేయి చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే టిడిపి అధిష్టానం కోవర్ట్ లకు బుద్ధి చెబుతాం అంటే అర్థం వైసీపీతో అంట కాగుతున్న నాయకులకు ఎటువంటి పదవులు లభించవని అర్థం వచ్చేలా సంకేతాలు ఇచ్చారు. పదవి ఇచ్చే ప్రతి నాయకుని బయోడేటా తో పాటు పార్టీ కోసం వాళ్ళు కష్టపడిన తీరు, ప్రతిపక్ష నాయకులతో వారికి ఉన్న సంబంధాలు, వారితో ఉన్న లావాదేవీలతో పాటు ప్రతి ఒక్క అంశాన్ని పరిగణలోకి తీసుకొని అధిష్టానం నాయకులకు అధికారం కట్టబడుతుంది. మరి పదవులు రాని వారందరూ కోవర్టని చెప్పే పరిస్థితి లేదు కానీ ఇటీవల పార్టీకి నష్టం కలిగించే చర్యలు చేస్తున్న చాలామంది కి సంబంధించిన వ్యవహారాలను మాత్రం టిడిపి అధిష్టానం స్పష్టంగా గమనిస్తుంది. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక నియోజకవర్గాలలో అనైక్యత ఉండడం నిజమే కానీ ప్రస్తుతం కొంతమంది చేస్తున్న కోవర్ట్ రాజకీయాలతో మాత్రం పార్టీ ఇబ్బందులు పాలు అవడం అయితే గ్యారెంటీ. ఇల్లు కట్టడం కష్టమేమో కానీ ఇల్లు కూల్చడం కష్టం కాదు అనే విధంగా ఎంతో కష్టపడి పార్టీని నిలబెట్టాలనే ప్రయత్నాలను కూడా కోవర్టులు నవ్వుతూనే నాశనం చేస్తున్నారనే విధంగా ప్రస్తుత పరిస్థితులు టిడిపిలో నెలకొన్నాయి. నిజమైన నాయకులు కార్యకర్తలు తమ హక్కుగా పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించవచ్చు కానీ వైసీపీతో అంట కాకుతూ కూడా టిడిపిలో కొనసాగుతూ అందరి ముందు పచ్చ కండువాలు కప్పుకుంటూ సాయంత్రం అయితే బులుగు ప్యాంటు వేసుకొని వైసిపి నాయకులతో వాకింగ్ చేస్తున్న అసలైన కోవర్టుల కు సరైన గుణపాఠం చెప్తే గాని తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అయోమయం పోదని పలువురు తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు. మొత్తానికి కోవర్ట్ అనే మాటకు అర్థం ఇక్కడ ఉండి అక్కడ వారికి సహాయం చేయడం. మరి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే వారిని ఏం చేయగలం వారి బుద్ధి మారేవరకు. ఇదే పరిస్థితుల్లో ప్రస్తుతం తెలుగుదేశం అధిష్టానం ఉంది. మరి కూర్చున్న కొమ్మనే నరికే నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుంటే ఏ పార్టీలో ఉన్న విలువ ఉంటుందని పలువురు తెలియజేస్తున్నారు.

# ఉమ్మడి కడప జిల్లా జేశాప్ జట్టు విజయం సాధించడం గర్వకారణం

**రాజంపేట,మేజర్ న్యూస్:**గుంటూరులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా జట్టు విజేతగా నిలవడం గర్వకారణమని రాజంపేట అన్నమయ్య ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్)అధ్యక్షుడు కొండూరు రఘురామరాజు అన్నారు. కడప జే శాప్ జట్టు లోని కెప్టెన్ రామసుబ్బారెడ్డి, జట్టు ఆటగాడు ఓబులేసులను రాజంపేట అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఘురామరాజు ఆధ్వర్యంలో స్థానిక జర్నలిస్టులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గుండ్రాతి విజయకుమార్, మలిశెట్టి సుబ్బనరసింహులు, తేజం రవి చంద్ర ప్రసాద్,గాడి అశోక్ రెడ్డి, తుపాకుల సురేష్ బాబు, కర్ణాటం అనిల్ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లకు క్రీడలు ఎంతో అవసరం



**(మొదటి పేజీ తరువాయి)** జరిగిన రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన కడప జిల్లా జట్టులో సభ్యులైన కెప్టెన్ రామసుబ్బారెడ్డి, సభ్యుడు ఓబులేష్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు క్రీడల్లో రాణించడం చాలా ఆనందంగా ఉందని, తప్పనిసరిగా క్రీడాకారుల అండగా ఉంటానని, భవిష్యత్తులో కూడా ప్రతి జర్నలిస్టు క్రీడలు ఆడడం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆయన తెలియజేశారు. రాజంపేట నుండి ఇద్దరు జర్నలిస్టులు రాష్ట్రస్థాయి విజేత జట్టులో ఉండడం చాలా ఆనందంగా ఉందని, ఎవరితోపాటు గెలుపొందిన జుట్టు సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# శివాని మరియు చందనలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలు

**-అంతర్జాతీయ మరియు జాతీయస్థాయిలలో బంగారు పథకాలను సాధించడం**

**అన్నమయ్య జిల్లాకు గర్వకారణం : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి,మేజర్ న్యూస్:** జవహర్ నవోదయ విద్యాలయ వలసపల్లి అన్నమయ్య జిల్లాలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాళ్లయిన శివాని మరియు చందనలు సాధించిన బంగారు పథకాలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలని మరియు అన్నమయ్య జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అంతర్జాతీయ మరియు జాతీయస్థాయిలలో బంగారు పథకాలను సాధించిన శివాని మరియు చందన లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. జవహర్ నవోదయ విద్యాలయ, వలసపల్లి అన్నమయ్య జిల్లాలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన శివాని జాతీయ మరియు అంతర్జాతీయ ప్యారాస్పోర్ట్స్ థాయిలాండ్ లో జరిగిన షార్ట్ పుట్ మరియు జావలిన్ త్రో పోటీలలో లలో 07 గోల్డ్ మెడల్స్ మరియు 01 సిల్వర్ మెడల్ ను సాధించారు. అదే పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన కే. చందన, జాతీయ స్థాయిలో బంగారు పథకాన్ని సాధించి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గీత మాట్లాడుతూ.... నవోదయ విద్యాలయ సమితి మరియు ఆదిత్య మెహతా ఫౌండేషన్ సంయుక్తంగా పేరా స్పోర్ట్స్ నందు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. మీరు ఈ పథకాలు సాధించి ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ...



దివ్యాంగురాళ్లయిన శివాని మరియు చందనలు సాధించిన బంగారు మరియు వెండి పథకాలు సాధించడం ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శమని వీరు సాధించిన విజయాలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలుగా నిలుస్తాయని కొనియాడారు.

## డీసీఎంఎస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి : యర్రగుండ్ల





**రైల్వేకోడూరు న్యూస్:** రైల్వేకోడూరు కూటమి ప్రభుత్వంలో డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమితులైన నూతన అధ్యక్షుడు యర్రగుండ్ల జయప్రకాశ్ జయప్రకాష్ శనివారం ఉదయం 11:00 గంటలకు కడప రాయచోటి రోడ్డులోని మాధవి కన్వెన్షన్ సెంటర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించబడుతోంది. ఈ వేడుకకు విచ్చేసి ఆశీర్వదించాల్సిందిగా ప్రజలందరినీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్టీ రైల్వే కోడూరు ఇన్‌చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు ఓబులువారిపల్లి మండలం ముక్కవారిపల్లి ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుకుంటున్నాము.

# సీఎం సహాయ నిధి ద్వారా రూ.4,42,123 ఆర్థిక సహాయం మంజూరు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని పలు పంచాయతీ లలో పర్యటించి బాధితులకు స్వయంగా చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అనేక కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది.అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం కు చెందిన 9 కుటుంబాలకు కలిపి రూ. 4,42,123/–లి ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.లబ్ధిదారులకు కోడూరు మండలం రెడ్డివారిపల్లి పంచాయతీ కెసి అగ్రహారం గ్రామంఈ చెక్కులను ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , టీడీపీ పార్టీ ఇంచార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి బాధిత కుటుంబాలకు స్వయంగా పరామర్శించి అందజేశారు.ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య పరిరక్షణను అందించేందుకు కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వల్ల ఎందరో పేదల జీవితాలలో మార్పు వస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయ నిధి ఎందరో ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతోంది అని పేర్కొన్నారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ధ్యేయంగా పనిచేస్తుంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్క బాధితుడికి సహాయాన్ని అందించి వారి జీవితాలలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మండల విద్యార్థులకు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్

**- అభినందించిన మండల విద్యాశాఖ అధికారులు**










**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని బడికాయలపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లోకేష్ నాయుడు,విజయ్ కుమార్,లక్ష్మీప్రసన్న ఈ ముగ్గురు విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి స్కాలర్షిప్స్ కు ఎంపికయ్యారు.వీరికి సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు నగదు వీరి వ్యక్తిగత ఖాతాలకు జమ చేయబడుతుందన్నారు.ఒకే పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎన్నిక కావడం సంతోషదాయకమని బి.కొత్తకోట మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వరచారిలు పేర్కొన్నారు.ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.గత ఐదు సంవత్సరాలుగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన మోహన్ నాయుడు విద్యార్థులను మరియు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.వారి సహకారంతోనే పదవ తరగతిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.అదేవిధంగా నూతనంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న బాలసంజీవ్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రమాదకరంగా రోడ్డు మలుపు

**-హెచ్చరిక బోర్డులు పెట్టాలంటున్న ప్రజలు**

**-పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**



**వీరబల్లి, మేజర్ న్యూస్:** రాయచోటి, వీరబల్లి నుండి వెళ్లే ఆర్అండ్ బీ రహదారి రోడ్డు మలుపులతో ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ మార్గంలో ఉన్న ఆక్వాసాగు, హేచరీలు, పరిశ్రమలకు ఈ దారిగుండా వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతిరోజు ఈ మార్గంలో ప్రమాదం జరగలేదంటే ఆశ్చర్యపోవాల్సిందే. వాహన శోధకులు ఎందరో ఈ మలుపుల వద్దప్రాణా లు పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఎదురుగా వాహనం వచ్చిందంటేగుం డెల్లో రైళ్లు పరిగెత్తాల్సిందే. అదిగాక రోడ్డుకు ఇరువైపులా చెట్లతో నిండి ఉండడం పక్కకెళ్తే ఏ గోతిలో పడతామోనన్న భయంతో మండల ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారు. ఇప్పటికైనా ఆర్అండ్ బీ అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పా టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆటో డ్రైవర్ దుర్మరణం

**రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండల పరిధిలోని పాలెం ఘాట్ రోడ్డులో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్ బి నాగేంద్ర (40) అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం చల్లవారిపల్లి వాసిగా గుర్తించారు.పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా యువకుడు మృతి

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు నియోజకవర్గము పట్టణ పరిధిలోని కడప రోడ్డు మార్గంలో నేషనల్ హైవే ప్రక్కన అదుపుతప్పి ఆటో బోల్తాపడటంతో ఆటో డ్రైవర్ మహేష్ 27 సంవత్సరాలు మృతి చెందిన సంఘటన పీలేరులో చోటుచేసుకుంది. ఎస్ఐ లోకేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి . పట్టణంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉన్న మహేష్ గురువారం రాత్రి సమయంలో కడప రోడ్డు మార్గంలో బోడుమల్లు వారిపల్లి నేషనల్ హైవే దగ్గర పీలేరు పట్టణంలోకి వస్తుండగా ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోవడంతో ఆటో డ్రైవర్ మహేష్ మృతి చెందడం జరిగిందని ఎస్సై తెలిపారు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.







## ఘనంగా ప్రారంభమైన ఊటుకూరు అంకాలమ్మ దేవత తిరుణాల

**- మొదటి రోజు అమ్మవారిని దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్**



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో మూడు రోజులు పాటు జరగనున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ దేవత తిరుణాల కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు మొదటి రోజు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. తిరుణాల సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు చేసి శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మొదటి రోజు తిరుణాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు రాజంపేట బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భువనగిరి పల్లి ఆర్చి వద్ద నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో సాయి లోకేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయి లోకేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుణాల సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు గ్రామాల్లోని పలు సమస్యలను సాయి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థులు చదువుతున్న వారికి సౌకర్యవంతంగా మంచినీటి సదుపాయం లేదని పిల్లల కోసం



ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు సాయి లోకేష్ ను అడగగా ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో పాఠశాలలో ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే గ్రామంలోని స్మశాన వాటికలో విపరీతంగా కంపచెట్లు, ముళ్లపదులు నిండిపోయి ఉందని దహన సంస్కారాలు చేసుకునే సమయంలో చాలా ఇబ్బందిగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి తన సాయి శక్తుల కృషి చేస్తానని సాయిలోకేష్ గ్రామ ప్రజలకు తెలియజేశారు. తిరుణాల ఏర్పాట్లు పెద్ద ఎత్తున ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నారని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకోవడం జరిగిందని సాయి లోకేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు నామ హరినాథ్, రాజంపేట రూరల్ బిజెపి జనరల్ సెక్రటరీ తోట వెంకట్, బాలిశెట్టి నారాయణ, ఉప్పు సుధాకర్, మల్లి శెట్టి శివ నారాయణ, మల్లి శెట్టి గోపి, కర్ణాటక మోహన్ బొమ్మరం శివశంకర,సాంబార్ ఓబయ్య, మల్లి శెట్టి పాండు, మల్లి శెట్టి శ్రీను,ముత్యాల వెంకటసుబ్బయ్య, కొసులూరి హరికృష్ణ, ఉదయగిరి రమణ, ఉప్పు సుబ్రహ్మణ్యం ఆకుల చంద్ర, సాంబారు చిన్న ఓబులేసు, ఊటుకూరు గ్రామం బిజెపి నాయకుడు మల్లి శెట్టి పాండు,మరియు గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన టింబర్ డిపో భాదితులను కలిసిన యల్లటూరు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం యస్.ఆర్ కళ్యాణ మంటపం ప్రక్కన ఉన్న అన్నమయ్య టింబర్ డిపో గురువారం రాత్రి అగ్నిప్రమాదానికి గురై అదిపెద్ద నష్టం జరిగింది. శుక్రవారంవిషయం తెలిసిన రాజంపేట జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదానికి గురైన డిపోను చూసి ఇంత పెద్ద ప్రమాదం జరగడం భాదగా ఉందని , అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరగడానికి కృషి చేస్తానని యజమాని పెమ్మనబోయిన హరికృష్ణ కు తెలిపారు.



## ఘనంగా చౌడేశ్వరీ దేవి నూతన శిలా విగ్రహ ప్రతిష్ట

**వీరబల్లి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శక్రవారం వీరబల్లి మండలం, పెద్దూరు కస్పా, మట్లి గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీ దేవి నూతన శిలా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌడేశ్వరి దేవి గుడికి చేరుకున్న డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు అర్చక స్వాములు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వీరబల్లి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేట రైల్వేస్టేషన్‌ను పరిశీలించిన గుంతకల్ డి.ఆర్.ఎం



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట రైల్వే స్టేషన్ ను గుంతకల్ రైల్వే డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా శుక్రవారం సందర్శించి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే సుందరీ కరణ కోసం అమృత భారత్ లో చేర్చి కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులు కొన్ని చోట్ల అసంపూర్తిగా ఉండడంతో వాటిని పరిశీలనకు శుక్రవారం అధికారులతో కలిసి రాజంపేటకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలి

- చిన్నతనం నుండే సామాజిక స్పృహ,సేవాగుణం అలవరుచుకోవాలి - అట్టహాసంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు సామాజికస్పృహ,సేవాగుణం పెంపొందించుకోవాలని వక్తలు పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి ప్రధాన శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం అట్టహాసంగా ముగిసింది.గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వై.ఎస్.ముని రత్నం,కామకోటి ప్రసాద రావు,డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, టీఎస్‌ఏ కృష్ణమూర్తి,యుగంధరాచారి, అధ్యాపకుడు కృష్ణమూర్తి,ప్రసాద్ శర్మ,మదన్ మోహన్,జీవీఎస్ బాబు,అధ్యాపకురాలు మోహన్ వల్లి, కవితా రాణి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు తమకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సెలవులు వచ్చినప్పుడు వాటిని వృధా చేసు కోకుండా గ్రంథాలయ పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు.చిన్నతనం నుండే సేవా కార్యక్రమాల ను,దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అదేవిధంగా సమాజంలోమర్యాదపూర్వకంగానడుచుకొని,పెద్దలను గౌరవించాలన్నారు.చిన్నారులుపుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకొని అందుకు వెచ్చించే ఖర్చును సమాజ సేవకు వినియోగించాలన్నారు.ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్కను నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. వేప, జామ, మామిడి చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు.అనంతరం గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం జూన్ 6 అనగా నేటితో ముగిసిందన్నారు.ఈ విజ్ఞాన శిబిరాన్ని జయప్రదం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు,అతిథులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ గ్రంథాలయ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు విద్యార్థులకు పర్యావరణం ప్రాముఖ్యత మరియు వాటి వినియోగాలపై అవగహన పెంచడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.నాగేంద్ర నాయక్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, పింఛా డ్యామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సహజ,మానవ నిర్మిత అంశాలన్నీ కలిపి ఒక జీవి యొక్క జీవితాన్ని ప్రభావితం చేసే వాతా వరణమే పర్యావరణం అన్నారు.నేల,నీరు,గాలి మానవ మనుగడకు అత్యంత అవశ్యకాలన్నారు.ఈ మూడు ఇప్పుడు కలుషితం అవుతూ ఉండడం భూమి మీద ఉన్న సకల జీవరాశికి ప్రాణసంకటం అయ్యిందన్నారు. పర్యావరణంలోకి విడుదలవుతున్న ఇతర కాలుష్య కారకాలతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణ వ్యవస్థల్ని మరింతగా ధ్వంసం చేస్తున్నాయని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని సమర్థంగా ఎదుర్కోడానికి ప్రపంచ దేశాలన్నీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కొందామనే నినాదంతో ఈ సంవత్సరపు పర్యావరణదినోత్సవాన్నిజరుపుకోవాలనిఐక్యరాజ్యసమితి కోరిందన్నారు.వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ చేరడంవల్ల వాతావరణం వేడెక్కిదాని ఉష్ణోగ్రత పెరిగిపోతోందని,కాలుష్యం పెరగడంతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు.విద్యార్థులు వీటిని దృష్టిలో ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ దీపంకర్ రాయ్,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ పూజారి రాజేష్,ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ వీరేష్,అనిత తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# యంగ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

- ప్రజల నుండి అనూహ్య స్పందన






**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం మంజునాథ్ కాలనీ అంగన్వాడి కార్యకర్త మల్లీశ్వరి అధ్యక్షతన అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్యశిబిరంలో మంజునాథ కాలనీ ప్రజలు సుమారు 200 మంది ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి వైద్యం 15,క్యాన్సర్ 4 ఉచితంగా వైద్యం చేయిస్తామని వైదేహి ఆసుపత్రి వైద్యులు హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ఎముకల డాక్టర్, గుండె వైద్య నిపుణులు,కంటి వైద్యం,జనరల్ సర్జరీ నిపుణులు హాజరై ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్ సభ్యులు అనిల్,రెడ్డి బాషా,గుండ్ల లక్ష్మిదేవి సీడీపీఓ సుజాతమ్మ,శాంతమ్మ అంగనవాడి సిబ్బంది మల్లేశ్వరి,పోర్డ్ ఆర్గనైజషన్ లలితమ్మ,మంజనాథ్ కాలనీ ప్రజలు వైదేహి సిబ్బంది క్యాంపు ఇంచార్జి డాక్టర్ లోకేష్ భరణి,సంకేష్,డాక్టర్ విఖ్యాత్, కిరణ్, శ్రేయస్ మురళి,చేతన్,కాజల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాలకు చొరవ చూపాలి




**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఇంచార్జి ఎంపీపీ నల్లగొండ లక్ష్మీ దేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో జూన్ 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్‌బ్రహ్మయ్య,హాజరయ్యారు ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల గురించి క్షుణ్ణంగా వివరించారు. మొదటగా మండల రెవెన్యూ ఆఫీసర్ వెంకటసుబ్బమ్మమాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారు కొత్తగా రేషన్ కార్డులకు అప్లై చేసుకోవాలని అన్నారు. అలాగే ప్రాథమిక విద్యుత్ శాఖ పశువైద్యాధికారి ఉపాధి హామీ ఇరిగేషన్ శాఖ అధికారులు అభిప్రాయాలను మరియు సమస్యలను స్పెషల్ ఆఫీసర్ క్షుణ్ణంగా వివరించారు. ఒంటిమిట్ట చెరువు వైస్ చైర్మన్ కట్ట యాదయ్య మాట్లాడుతూ చెరువులో మట్టి నిజమైన రైతులకే పాస్ పుస్తకాలపై రైతులకే పర్మిషన్ ఇవ్వాలని రైతుల పట్ల ఊరుకునేది లేదని కట్టాయనోదయ ఇరిగేషన్‌శాఖపైవిరుసిగ్గుపడ్డాడు. అంతేకాకుండా విద్యార్థుల శాతం తగ్గడానికి కారణం ఉపాధ్యాయులే అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఎంఈఓ ఉక్కిరి బిక్కిరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌస్ బాషా, ఈవోపీఆర్డి ప్రసాద్ ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శి సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

ఎంఈఓ.వెంకటరమణ



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్టిఇ యాక్ట్ ప్రకారం ఈ విద్యా సంవత్సరం 1వ తరగతిలో ఉచిత ప్రవేశం కల్పించబడినది. మొదటి దఫా లాటరీ పద్ధతిలో సీట్లు వచ్చిన విద్యార్థులను ఆయా పాఠశాలల్లోచేర్చాలనిమండలవిద్యా శాఖధికారి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ములకలచెరువుశారదస్కూల్‌లో సీటు వచ్చిన విద్యార్థులనుమండలవిద్యాశాఖ అధికారి వెంకటరమణ పాఠశాలలో ఆధ్వర్యంలో అడ్మిషన్ చేసి విద్యార్థిని పాఠశాలను చేర్పించారు.

# త్యాగానికి,మతసామరస్యానికి ప్రతీక బక్రీద్

- మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మాద్

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :**
త్యాగానికి,మతసామరస్యానికి ప్రతీక అయిన బక్రీదు పర్వదినాన్ని సుఖ,సంతోషాలతో జరుపుకోవాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు.శుక్రవారం నిమ్మనపల్లె మండలం, ముష్టూరు పంచాయతీ, చల్లావారి పల్లిలోని నూరాని మసీదులో స్థానిక ముస్లింలతోకలిసిప్రత్యేకప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూశనివారంబక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రజలంతా ఐకమత్యంతో ,సోదరభావంతో మతసామరస్యంవెల్లివిరిసే విధంగా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని,అన్ని మతాలవారు పండుగలనుఐకమత్యంతోజరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు ఖాదర్ బాషా, అమ్‌జాద్ భాయ్, నిమ్మనపల్లె రఫీ,మస్తాన్, షాదు,జీలానీ భాయ్,ముబారక్ భాయ్, హైదర్ సాబ్,యూనస్, మజార్, హబీబ్, ఖిజార్ ఖాన్,జాబీల్లాస్,సాదిక్ మసీదు కమిటీ పెద్దలు పాల్గొన్నారు



# ప్రతి మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

- అభివృద్ధి పథకాలకు అవసరమైన భూములను గుర్తించాలి - రెవిన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి,మేజర్ న్యూస్ :** జిల్లాలోని మండలాల్లో ప్రభుత్వ భూములకు తగిన విధంగా రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో... సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, తాసిల్దారులతో రెవిన్యూ అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జీవో ఎంఎస్ నెంబర్ 30 మార్గదర్శకాల మేరకు అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణ రెగ్యులరైజేషన్, రీ సర్వే, ఫ్రీ హోల్డ్ భూములపై తీసుకున్న పిఓటి కేసులు, 22(ఏ)భూముల పరిష్కారం తదితర అంశాలలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు భూములు అవసరం అవుతాయని, మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి తగిన రక్షణ కల్పించాలన్నారు. ఈ అంశంలో మండలాల వారీగా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. అలాగే ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం 2025లో భాగంగా ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు 2019 అక్టోబరు 15కు ముందు ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించుకుని ఏర్పరచుకున్న నివాస గృహాలలో అభ్యంతరకరం లేని వాటి క్రమబద్ధీకరణ అంశంలో గుర్తించిన యూనిట్లు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అలాగే హౌసింగ్ రీ వెరిఫికేషన్ పెండింగ్ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు సాధ్యతలపై కూడా వెంటనే నివేదికను పంపాలని సూచించారు. జిల్లాలో పచ్చి మేత పెంపకానికి డివిజన్, మండల స్థాయిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, డికేటీ, ప్రైవేట్ భూములను ప్రతి మండలంలో కనీసం 3వేల ఎకరాలను గుర్తించాలని, ఇందుకు ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. వివిధ పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి, ధోబిఘాట్ల ఏర్పాటుకు అవసరమైన భూముల ప్రతిపాదనలు కూడా వెంటనే సమర్పించాలన్నారు. అదేవిధంగా రీ సర్వే ప్రగతి, ఫ్రీ హోల్డ్ భూములపై తీసుకున్న పిఓటి కేసులు, 22(ఏ)భూముల పరిష్కారం తదితర అంశాలలో కూడా మండలాల వారీగా సమీక్ష చేశారు. ప్రగతిలో వెనకబడిన మండలాల తాసిల్దార్లను కారణాలు అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. రెవిన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పూలు, పండ్ల తోటల వ్యవసాయం అలవాటు చేసుకోండి

- ప్రొఫెసర్ డాక్టర్ రాజా నాయక్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక వ్యవసాయానికి రైతుకు అండగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిలుస్తుందని వైయస్సార్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ రాజా నాయక్ తెలిపారు. శుక్రవారం ఆర్.బి.కెలో జరిగిన రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ స్థానిక రైతులు టమోటా సాగుపై ఎక్కువ మక్కువ చూపుతున్నారని టమోటా సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. టమోటా మరియు మామిడి రైతులు అడిగిన పలు సమస్యలకు సానుకూలంగా సమాధానం ఇచ్చారు. స్థానికంగా గల రైతులు ఇక్కడ వాతావరణానికి పూలు, పండ్ల వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. విస్తరణ శాస్త్రవేత్త మాధురి వరి, వేరుశనగ పంటల నూతన వంగడాలపై అవగాహన కల్పించారు. సిరికల్చర్ అధికారి నాగేశ్వర్ రెడ్డి పట్టు పరిశ్రమ సాగు ఇందుకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీల గురించి వివరించారు. వ్యవసాయ అధికారి రమణ కుమార్ మాట్లాడుతూ రైతులు మిశ్రమ పంటలపై దృష్టి సారించాలని ఒక పంటలో రైతు నష్టపోయిన మరో పంటలో లాభం పొందే అవకాశం ఉంటుందని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సృజన, ఏఈఓ పల్లవి,సురేష్,అంబేద్కర్,జయరాంమండలంలోని రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అంకాలమ్మ అమ్మవారికి పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని,మాధవరం-1 ఎస్.కె ఆర్ నగర్ ఎస్సీ కాలనీ గ్రామంలో వెలసిన శ్రీ అంకాలమ్మ, అమ్మవారికి గ్రామస్తులు, శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా అంకాలమ్మ అమ్మవారితిరుణాల మహోత్సవం సందర్భంగా అమ్మవారికి, అభిషేకాలు, అలంకరణ, సహస్ర నామార్చన, కుంకుమార్చన, అర్చనలు వంటి పూజ కార్యక్రమా లను నిర్వహించారు మహిళలు కాయ కర్పూరం, సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, సాయంత్రం అంకాలమ్మ అమ్మవారి, బియ్యపు, కొలత, సాధులచేఅమ్మవారికథచెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి

- సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి




**కలికిరి మేజర్‌న్యూస్:** మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలను పిలిచి బక్రీద్ పండుగ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ హిందూ ముస్లిం మతసామరస్యానికి ప్రతీక అని కుల మతాలకు అతీతంగా పండుగను ఆనందోత్సవాలు మధ్య జరుపుకుంటారని అయితే ఈ పండుగ సందర్భంగా ఆవులను, దూడలను, ఒంటెలను పేదలకు పంచడం పేరిట వధించరాదని అలా చేసిన ఎడల క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఆదివారం జరగబోయే గుట్టపాలెం గుండ్లూరు తిరుణాల సందర్భంగా చాందిని బండ్లు కట్టేవారు కలికిరి పోలీస్ స్టేషన్ అనుమతి తీసుకోవాలని చాందిని బండ్ల వద్ద ఎలాంటి రికార్డ్ డాన్స్ లు గానీ, డాన్స్ లు కానీ, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని అలా నిర్వహించినవారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** మండలంలోని, మాధవరం, 1, పార్వతిపురం గ్రామంలో వెలసిన శీతల గంగమ్మ అమ్మవారి 22, వార్షికోత్సవాలవేడుకలు సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పురోహితులు, అనిల్ కుమార్ శర్మ శుక్రవారం మాట్లాడుతూ శీతల గంగమ్మ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా, గణపతి పూజ, మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి, చండీ హోమం, తదితర పూజా కార్యక్రమంలో వైభవంగా జరిగాయని తెలిపారు,పార్వతిపురం, ఉప్పరపల్లి, మాధవరం, చాముండేశ్వరి పేట తదితర గ్రామ మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు, రాధాకృష్ణశర్మ, రాఘవేంద్ర శర్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



## అవినీతి రహిత,సంక్షేమ పాలన బీజేపీతోనే సాధ్యం

– దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

– బిజెపి జిల్లా నాయకులు సాయి లోకేష్,యల్లంపల్లి ప్రశాంత్ ప్రశంసలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అవినీతి రహిత,సంక్షేమ పాలన బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు,కార్యకర్తల సమావేశం పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ముఖ్య అతిధిగా విచ్చేసారు.ఈ సందర్భంగా సాయి లోకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రదానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 11 సంవత్సరాలుదిగ్విజయంగాపూర్తయి ఉన్నారు.ఈ 11 సంవత్సరాలలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సుపరి పాలన అందించారని,ఈ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్య కర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి,జిల్లా నాయ కులు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ రాజు,మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,బండి ఆనంద్, పిల్లస్వామి నాయక్,మండల అధ్యక్షులు తరిగొండ వెంకటరమణా రెడ్డి,కిరణ్, కృష్ణప్ప,పూల నాగరాజు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కారానికి ఎంపికైన మదనపల్లె విద్యా కుసుమం

– ఈనెల 9న జిల్లా కలెక్టర్ నుండి పురస్కారం అందుకోనున్న ఆర్.తేజస్విని



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం నుండి జనరల్ కేటగిరి లో ప్రతిభ పుర స్కారానికి విద్యార్థిని రుద్ర య్యగారి తేజస్వినిఎంపికైంది.ఈనెల 9వ తేదీ అనగా సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందు కోనుంది.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకిగాను 989 మార్కులు సాధించినందుకు జనరల్ కేటగిరీలో ప్రతిభ పురస్కారానికి రుద్రయ్యగారి తేజస్వినిని ఎంపిక చేశారు.సోమవారం జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో సుధా కన్వెన్షన్ హాల్ నందు జరిగే కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ పురస్కారం ప్రదానం చేయ నున్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిరుద్రయ్య గారి తేజస్విని మాట్లాడుతూ తన ప్రతిభని గుర్తించి ప్రభుత్వం ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల గర్వంగా ఉంద న్నారు.ఇందుకు జిల్లా కలెక్టర్,రాష్ట్ర ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తన ప్రతిభకు కారణమైన కళాశాల యాజమాన్యానికి ధన్య వాదాలు తెలిపారు.భవిష్యత్తులోనూ మరింత బాధ్యతగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని పేర్కొన్నారు.తనను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు రుణపడి ఉంటానని స్పష్టం చేసింది.

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే ప్రజాదర్బార్

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం – ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రజా వేదిక నందు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే వారిని సమస్యల పరిష్కార వేదిక ద్వారా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.శుక్రవారం మదనపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక నందు మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా గ్రీవెన్సులో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడివాటిని పరిష్కరించడం జరిగింది.ఇందులో భాగంగానిమ్మనపల్లిమండలం, రాచవేటివారిపల్లి పంచాయతీ, వడ్డీపల్లి దగ్గర తాగునీరు అవసరం ఉందని అర్జీ ఇవ్వగా వెంటనే అధికారుల తో మాట్లాడి వెంటనే బోరు వేయాలని ఆదేశించారు. పింఛన్ కొరకు వచ్చిన అర్జీలను విచారించి వెంటనే పింఛన్ వచ్చేలాగా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.తల్లితండ్రులని వేధిస్తున్న కొడుకుపై చర్యలు చేపట్టాలని నిమ్మనపల్లి ఎస్సైకి తెలిపారు.రేషన్ కార్డు కొరకు ఇచ్చిన అర్జీపైవిచారించివెంటనేలబ్ధిదారునికిరేషన్‌కార్డు మంజూరు చేయాలని సూచించారు.అలాగే శుక్రవారం జామీయా మసీదులో జరిగినప్రత్యేక ప్రార్థనలకుఆయనహాజరయ్యారు.అనంతరం మదనపల్లి నియోజకవర్గ ముస్లింమైనార్టీప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు,టిడిపినాయకులు నాదెళ్ల శివన్న, చెంద్రాయుడు ,జెసిబి వేణు,ఇంతియాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులలో విజ్ఞానాన్ని నింపడమే గ్రంథాలయాల లక్ష్యం

– ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం – కురబలకోట గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ వెల్లడి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేర కు కురబలకోట శాఖ గ్రంథాలయం నందు నిర్వహించిన ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం అట్టహాసంగా ముగిసింది.స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో 40 రోజులపాటు సమ్మర్ క్యాంపు కొనసాగింది.ఇందులో భాగంగా బాల్యం నుండి పిల్లలకు పుస్తక పఠనాశక్తి పెంపొందించడంతోపాటు విజ్ఞాన వికాసాన్ని పెంచడం,ఇంగ్లీష్ గ్రామర్,బుక్స్ రీడింగ్,స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్,పేపర్ క్రాఫ్ట్,యోగ స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా జీకే,మ్యూజికల్ చైర్స్ తదితరఅంశాలపైశిక్షణఇవ్వడం జరిగింది.ఈ ముగింపు కార్యక్ర మానికిఎంపిడిఓగంగయ్య,కురబలకోటపంచాయతీ సెక్రెటరీ శేషగిరి రావు,జడ్పీహైస్కూల్‌క్రాఫ్ట్ ఉపాధ్యాయినినాగమణి, గ్రంథాలయ అధికా రిబి.చంద్రశేఖర్‌నాయక్‌తదితరులుహాజర య్యారు.40 రోజులు పాటు జరిగినసమ్మర్‌క్యాంపులోనిర్వహించినవివిధకార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ముఖ్య అతిథులు ద్వారాప్రశంసాపత్రాలు,బహుమతులను విజేతలు అందుకు న్నారు.ఈసందర్భంగాశాఖగ్రంథాలయఅధికారిబి.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూకురుబలకోట శాఖ గ్రంథాల యంలో 40రోజు లుపాటు నిర్విఘ్నంగా జరిగిన సమ్మర్ క్యాంపుకు విద్యార్థులను పంపిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలుతెలిపారు.ఈసమ్మర్‌క్యాంప్‌వలన విద్యా ర్థు లకువివిధఅంశాలపైనసంపూర్ణఅవగాహనకల్పించామని పేర్కొ న్నారు. అలాగేఆటల పోటీలలోప్రతిభ కనబరిచినవిద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులుఅందజేశామన్నారు.సచివాలయం సిబ్బంది మల్లికార్జున, రిసోర్స్‌పర్సన్ వల్లి,గ్రంథాలయ సిబ్బంది పద్మావతమ్మలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది

– వెన్నుపోటు మాజీ సీఎం జగన్ ఇంటి నుండే మొదలైంది – టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన ఆదర్శవంతంగా సాగుతోందని తెలుగుదేశం పార్టీ మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు,రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కురవంక రజక సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మొదటి ఏడాది పాలనలోనే నియోజకవర్గం అభివృద్ధిలో గణనీయంగా పురోగతి సాధించారని ప్రశంసలు గుప్పించారు.కొట్లాది రుపాయ లతో అభివృద్ధి పనులు పూర్తి చేసి చూపించారని వెల్లడిం చారు.అయితే మొదటి ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జీర్ణించుకోలేని ప్రతిపక్ష వైకాపా వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించడంపై ఆక్షేపించారు. అసలు వెన్నుపోటు మొదలైంది మాజీ సియం జగన్ మోహన్ రెడ్డి ఇంటి నుండేనన్నారు.గత ఐదేళ్లు వైఎస్ ఆర్సిపి వెన్నుపోటు రాజకీయాలు చేసినందుకే ప్రజలంతా 11 సీట్లకు పరిమితం చేసి ఇంటికి సాగనంపినా ఇంకా మార్పు రాలేదని ఏద్దేవా చేశారు.సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళు ్లగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు.ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల్లో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలవుతోందని,భరోసా పెన్షన్లు పెంచడంతోపాటు, డియస్సి ద్వారా టీచర్లు నియామకానికి పరీక్షలు ప్రారం భకావడం జరిగిందని,త్వరలోనే తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానున్నాయనిగుర్తుచేశారు.నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మాణం,తాగునీటి ఎద్దడి నివారణకు కొత్త బోర్లు వేసి నీటిసరఫరా పునరుద్ధరణతో సమస్యలను సత్వరం పరిష్కారం చేయడానికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవడం జరుగుతోందని గుర్తుచేశారు.అంతేకాకుండా రైతులకు సబ్సిడీతో డ్రిప్ పరికరాలు,ఆధునిక యంత్రాలు అందివ్వడంతో పాటు,పాడి రైతులకు అండగా నిలిచిన ఘనత కూటమి ప్రభుత్వందేనన్నారు.ఈ నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి ఆరోపణల్లో ఎలాంటి విశ్వసనీయత లేదని ఖండించారు.ఈ కార్యక్రమంలో రజక సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి, రజక సంఘాలు ప్రతినిధులు మునిరత్నం,బంద్రేవు రమణ,శివయ్య,వెంకటా చలపతి,ఆనంద్,కలకడ రెడ్డెప్ప, నరసింహులు,శ్రీనివాసులు,హరిలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో వేసవి శిక్షణా ముగింపు కార్యక్రమం





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని శాఖ గ్రంథాలయము నందు శుక్రవారం వేసవి శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము 2025, ఏప్రిల్ 28 నుండి జూన్ 6 తేదీ వరకు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులకు మంచి అధ్యాపకులచే ఇంగ్లీష్ గ్రామర్ తెలుగు సంధులు సమాసాలు గురించి చక్కగా వివరించారని ఆయన అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వివిధ వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థులకు ప్రతి అంశము నుండి ప్రథమ ద్వితీయ తృతీయ బహు మతులును అందజేశారు. ఈ గ్రంథాలయ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ 2 సుందర బాబు చేతులమీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలో పాల్గొనిన ప్రతి విద్యార్థికి కన్సలేషన్ బహుమతులను అందించారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం శంకరయ్య గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారని గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు తెలిపారు.అదే కోవలో ...ఎన్ ఎం ఎం ఎస్‌లో పైన బహుమతి అందుకుంటూ కన్పిస్తున్న విద్యార్థునీ జెడ్పీ గర్ల్ హైస్కూల్‌లో 8వ తరగతి గత డిసెంబర్ 8న జరిగిన ఎన్ఎం ఎం ఎస్ పరీక్షలో సుమారు 50 మంది విద్యార్థులలో అనంత రాజు పేట పంచాయతీ నారాయణరాజు పోడు చెందిన నార్ల సిరినందన ఉత్తీర్ణత సాధించి హైస్కూల్ కు వన్నె తీసుకు వచ్చిందని జెడ్పీ గర్ల్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు సి రామయ్య తెలిపారు.ఆయన ఆధ్వర్యంలో ఆయన క్రమశిక్షణలో ఉత్తీర్ణత సాధించిందని, అదేవిధంగా ఆ విద్యార్థిని రైల్వే కోడూరు గౌర్నమెంట్ హాస్టల్ ఉంటూ, హాస్టల్ వార్డెన్ అమృత జ్యోత్న్న కొన్ని కొన్ని సబ్జెక్టులలో హాస్టల్‌కి వచ్చిన తర్వాత పిల్లలందరికీ వారికి అర్థమయ్యే రీతిలో రిపీట్ చేసినందుకు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె హాస్టల్లో ఉన్న విద్యార్థులందరినీ ప్రోత్స హించడంతో మా కుమార్తె కూడా ఉత్తీర్ణత అవ్వడం విశేషం అని సిరి నందన తల్లిదండ్రులువార్డెన్‌కుధన్యవాదాలుతెలుపుతూ ఆ తర్వాత కూడాఅదేస్థాయిలోమాఅందరి విద్యార్థులను ప్రోత్సహించాలని హాస్టల్ వార్డెన్ అమృత జోష్నను కోరారు.పై ఫోటోలో నార్ల సిరి నందన ఎం ఈఓ సుందర్ బాబు నుంచి బహుమతి అందుకుంటూ, ఎన్ ఎం ఎం ఎస్ లో ఉత్తీర్ణత సాధించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# టెన్జింగ్ నార్గే జాతీయ సాహస అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**రాయచోటి, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు 2024 సంవత్సరమునకు గాను "టెన్జింగ్ నార్గే జాతీయ సాహస అవార్డు" కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని అన్నమయ్య జిల్లా, స్టెప్, ముఖ్య కార్యనిర్వహణాధికారి సి. సాయి గ్రేస్ తెలియజేసారు. ఈ అవార్డునకు గత మూడు సంవత్సరాల్లో అనగా 2022, 2023 మరియు 2024 లో భూమి, నీరు (సముద్రం), గాలి వంటి వాటిపై చేసిన సాహస కార్యకలాపాల నందు అత్యుత్తమ విజయాలు సాధించిన వారిని పరిగణనలోనికి తీసుకుంటారు. సాహస క్రీడల్లో తమను తాము అంకితం చేసుకొని, నైపుణ్యము ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యం కింద ఈ అవార్డును ఏటా రాష్ట్రపతి చేతుల మీదుగా బహుకరిస్తారు, అవార్డు గ్రహీతలకు టెన్జింగ్ నార్గే కాంస్య విగ్రహంతోపాటు ప్రశంసా పత్రం, రూ. 15 లక్షల నగదు అందిస్తారు. ఈ అవార్డు కోసం ఆన్ లైన్ వెబ్ సైట్ https://awards.gov.in ద్వారా జూన్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరముల కొరకు మేనేజర్ శ్రీ వి.వి. సుబ్బరాయుడు, 9949298810 మరియు జూనియర్ అసిస్టెంట్ శ్రీ వి.వి. నారాయణ , 9849497045 నెంబర్‌లను కార్యాలయ పని వేళల యందు సంప్రదించవలెననీ తెలిపారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**రాయచోటి, మేజర్ న్యూస్:** మత సామరస్యానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ అన్నమయ్య జిల్లా ముస్లిం వాసులకు సకల శుభాలతో అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం. అత్యంత ఆరాధ్యమైనది మరియు ప్రీతికరమైనదన్నారు. ముస్లిం ఆరాధ్య గ్రంథం దివ్యఖురాన్ ప్రకారం సమాజంలో త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారన్నారు. ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ దానగుణానికి, త్యాగానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని వారు ఆకాంక్షించారు.బక్రీద్ పండుగ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు కూడా శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరము బహుమతుల ప్రధానోత్సవం



**కలకడ,మేజర్‌న్యూస్ :** స్థానిక శాఖ గ్రంథాలయము నందు బహుమతుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంపు ఏప్రిల్ నెల 28వ తేదీ నుండి నిర్వహించిన పుస్తకాలు చదవడం, కథలు చెప్పడం,న్యూస్ పేపర్స్ చదవడం,డ్రాయింగ్ జనరల్ నాలెడ్జ్ పై అవగాహన పిల్లలకు ఎంటర్టైన్మెంట్‌గా గేమ్స్,క్యారమ్స్,చెస్,లూడో వంటివి అందించడం డ్రాయింగ్ వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించి ఈ పోటీలలో గెలుపొందినవారికిఈరోజునబహు మతులను ప్రధానం చేయడం జరిగింది గ్రంథాలయ అధికారి అమర్నాథ్, విద్యార్థినీ,విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు. బహుమతుల ప్రధానం కార్యక్రమంతో ఈ సమ్మర్ క్యాంపును ముగించడం జరిగింది.

## యువతి అదృశ్యం – కేసు నమోదు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** యువతి అదృశ్యమైన సంఘటన బి.కొత్తకోట మండలంలో జరిగింది.పట్టణంలోని జయశ్రీ కాలనీలో నివాసముండే నరసింహులు కుమార్తె (నవిత) వయస్సు (19) అంగళ్లలోని ఓ ప్రైవేట్ కళాశాల నందు బిసిఏ రెండవ సంవత్సరం చదువుతుతోంది. ఈనెల నాలుగో తేదీ (బుధవారం) ఉదయం 10 గంటలకు నరసింహులు అతని భార్య వ్యవసాయ పనులు నిమిత్తం పొలం వద్దకు వెళ్లారు.ఇంటిలో ఎవరూ లేని సమయంలో నవిత ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయింది.యువత తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు స్నేహితులు, బంధువులఇళ్లలో వెతికారు.యువతి ఆచూకీ లభించకపోవడంతో తండ్రి నరసింహులు ఫిర్యాదుమేరకుబి.కొత్తకోటపోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దోమల పెరుగుదల అరికడదాం

సబ్ యూనిట్ అధికారి, ఇండ్ల సుబ్బరాయుడు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మలేరియా వ్యతిరేక నివారణ మాసోత్సవాలు సందర్భంగా పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి, మండల కేంద్రమైన సిద్ధవటం దిగువ పేట, గాంధీవీధిలో శుక్రవారం దోమల పెరుగుదల అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు శుక్రవారం మాట్లాడుతూ జూన్ 01 తేదీ నుండి 30తేదీవరకుమలేరియా వ్యతిరేక, మాసోత్సవాలు సందర్భంగా దోమలు కుట్టడం వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు సోకే ప్రమాదం ఉందని దోమలు, పుట్టకుండా, మరియు కుట్టకుండా , మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ గృహాల చుట్టూ నీరు నిల్వ ఉన్నచో లార్వా ఉత్పత్తి చెంది దోమలు విపరీతంగాపెరిగే అవకాశం ఉందని దోమల నివారణకొరకై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించి పరిశుభ్రంగాపెట్టుకోవాలనితెలిపారు సూపర్వైజర్, పద్మావతి, మౌలాలి,హెల్త్ అసిస్టెంట్, వెంకటసుబ్బయ్య, వైద్య సిబ్బంది, లోకేశ్వరి, శారద, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలి

ఎంఈఓ- నాగ సుబ్బరాయుడు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** పాఠశాలలోని విద్యార్థులకు సుచి, శుభ్రత, రుచికరమైన వంటకాలపై డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నూతన మెనూ పై కుకింగ్ ఏజెన్సీలకు శిక్షణా కార్యక్రమం నిర్వ హించినట్లుఎంఈఓ-2నాగ సుబ్బ రాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక యుపి స్కూల్లో మండలంలోని63పాఠశాలల కుకింగ్ ఏజెన్సీ లకు రాష్ట్రస్థాయి శిక్షకురాలుచంద్రకళ విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనంలో వండా ల్సిన నూతన మెనూ విధానాన్ని కూలం కషంగా వివరించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నూతన మెనూ పాఠశాలల్లో భోజనం వండాలని ఎం ఈఓ సూచించారు.ఈశిక్షణ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యా యుడు రెడ్డప్పరెడ్డి, అధ్యా పకు లు, కుకింగ్ ఏజెన్సీ సభ్యులు పాల్గొన్నారు.

# త్యాగం,ఐకమత్యం,సహనానికి ప్రతీక బక్రీద్

– కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** త్యాగం,సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె. బాషాపేర్కొన్నారు.శుక్రవారంఆయన మాటాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతి స్ఫూర్తితో ప్రజలు సత్యం,న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతా భావాన్ని అలవరచుకోవాలని కోరారు. అలాగే ముస్లిం సోదరులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా,సుఖ శాంతులతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.భగవంతుడుకృపతో ఎల్ల ప్పుడూ ఉండాలని,దేశం,రాష్ట్రంలో మతసామ రస్యం వెల్లివిరియాలనిఆకాంక్షించారు. ము స్లింలు సంతోషకరమైనవాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోరుకున్నారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి

శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని.. మత సామరస్యంతో వ్యవహరిస్తూ జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ నెల 7న బక్రీద్ పండుగను పురస్కరించు కొని... శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి.. వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల మత పెద్దలతో కలెక్టరు అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక అయిన అన్నమయ్య జిల్లాలో ఇటీవల మదనపల్లి నిర్వహించిన హనుమాన్ శోభా యాత్ర శాంతియుతంగా జరిగింది. అదే స్ఫూర్తితో శనివారం బక్రీద్ పండుగ కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాలకు సంబంధించి చట్టాన్ని ఉల్లంఘించకుండా, శాంతియుతంగా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా ప్రశాంతంగా పండుగను సంతోషంగా జరుపు కోవాలని అన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాల న్నారు. వధ చేసే జంతువులను కూడా అత్యంత మానవీయ కోణంలోనే నిర్వహించాలని సూచించారు. నిషేధించబడిన ఆవులు, దూడలు, ఒంటెల వధకు పాల్పడరాదన్నారు. ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.. అన్ని మతాల ప్రజలు సహనం, సంయమనంతో సంతోషంగా... సంప్రదయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అతి వేగవంతంగా అసత్య లేదా తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే.. అన్ని మతాలకు చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్లాటర్ హౌస్‌లవద్దఏర్పడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతిమండలంలోకూడాసమా వేశాలుఏర్పాటుచేసి..సంబంధిత పంచా య తీ, రెవెన్యూ,పోలీసుఅధికారులను సమన్వ యం చేసుకుంటూజిల్లాలోబక్రీద్‌పండుగ ప్ర శాంతంగాజరిగేలాచర్యలు తీసుకోవాలన్నారు.

24/7 : కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేశామన్నారు. ఇందులో భాగంగా 24/7 ప్రకారం కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, జిల్లా నోడల్ అధికారిని కూడా నియమించినట్లు చెప్పారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని, ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. నిషేధించబడిన ఆవులు, దూడలు, ఒంటెలను ఎవరు రవాణా చేయరాదు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో రాత్రి 9 నుంచి ఉదయం వరకు పెట్రోలింగ్ టీములు ఉన్నాయని, చెక్పోస్టులలో కూడా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందరూ చట్టాలను గౌరవించాలి, ఎవ్వరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదన్నారు. తెలియనితనంతో కొందరు చేసే చేష్టలు ఇతరులకు ఇబ్బందికరంగా మారుతాయి. అలాంటి సమయాలలో అందరూ సంవయనం పాటించాలి. ఎవరికి ఇబ్బంది లేకుండా గుర్తించిన ప్రదేశాలలోనే జంతువధ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను ఇతరులకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సామరస్యంగా, సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో జేసి ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ స్లాటర్ హౌస్‌ల వద్ద శానిటేషన్, మంచినీటి సరఫరా చేయాలని, అలాగేఅంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవిన్యూ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు మాట్లాడుతూ... చట్టం నిర్దేశించిన మార్గదర్శకాలను అను సరించి బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో మతసామరస్యంగా నిర్వహిం చుకునేలా తమ సంపూర్తిసహాయ సహకారాలు అందిస్తామని, ఈ మేరకు అందరికీ అవగాహన కలిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డిఆర్వో మధుసూదన్ రావు, అడిషనల్ ఎస్పీలు ఎం.వెంకటాద్రి, మనోజ్ రామనాథ్ హెడ్జ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, శాంతి కమిటీ సభ్యులు, అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ జరుపుకోవాలి

మన్నూరు సిఐ కుళ్లాయప్ప



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మన్నూరు రూరల్ మండలంలోని బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోద రులకు మన్నూరు రూరల్ సీఐ కుళ్లాయప్ప శుక్రవారంఓ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ ఉల్ అదా (బక్రీద్) త్యాగానికి, భక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని తీసుకురావాలని, ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. పండుగల సందర్భంగా వదంతులు, పుకార్లను నమ్మకూడదని తెలియజేయాల్సిన బాధ్యత మత పెద్దలదేనన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో వీడియోలను గాని, వార్తలు గాని, షేర్ చేసే ముందు నిజమా కాదా తెలుసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల గ్రూపులలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేసిన వారి పై ఆయా గ్రూప్ అడ్మిన్లపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

# ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు అవార్డులు

**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** 2024-2025విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డులు వచ్చినట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్ వాహిద్ 575/600, నవీన్ కుమార్ రెడ్డి 589/600, పల్లవి 573/600, తంబళ్లపల్లె హై స్కూల్‌కు చెందిన హిమ బిందు 575/600, గోపి దిన్నె హై స్కూల్ కు చెందిన జోష్ణవి 558/600 విద్యా ర్థులు ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభఅవార్డులఎంపికపై విద్యార్థులకు శుభాకాంక్షల తో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందం, తంబళ్లపల్లె, గోపి దిన్నే హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందానికి ప్రశంసలుజల్లుకురిపిస్తూభవిష్యత్తులో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు లు ఆకాంక్షించారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగిరిపల్లి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి స్వగృహంలో ఐదు మంది లబ్ధిదారులకు 18 లక్షల 27, వేల 782రూపాయలచెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రమాదాలు, అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానాల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఓ వరంలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం కొరకు కూటమి ప్రభుత్వం చేయూ తనిస్తుందని అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.

# బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– మదనపల్లి డిఎస్పి మహేంద్ర సూచనలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని మదనపల్లి డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం బి.కొత్తకోట పట్టణంలోని ఈద్గాను ఆయన స్థానిక పోలీసులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం బక్రీద్ పండుగ వేళ ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసుకు నేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ పటిష్ట ఏర్పాటు చేసిందన్నారు. హిందూ,ముస్లింలు ఐకమత్యంతో పర్వ దినాలు జరుపుకొని మతసామరాస్యాన్ని చాటాలన్నారు. అదేవిధంగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ జీవన్ గంగానాథ్ బాబు,పోలీసులు పాల్గొన్నారు.

విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

## యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**గాలివీడు, మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలంలో 13వ తారీకు జరిగే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు తెలియజేశారు. శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ ,జిల్లా టూరిజం ఆఫిసర్, మండల్ లెవల్ ఆఫీసర్స్ ఎంఈఓ, ఐసిడిఎస్ , ఆరోగ్యశాఖ, ఎంజిఎన్ఆర్జిఎస్ , డిఆర్డిఏ, పంచాయతీరాజ్ సిబ్బంది తో ఈ నెల13వతేదినజరపవలసిన యోగ కార్యక్రమము సన్నాహక కార్యక్రమముల గురించి ఎంపీడీవో కార్యాలయం నందు సమీక్ష చెయడమైనది మరియు ఎంపీడీఓ తో కలిసి వెలిగల్లు ప్రాజెక్టు నందు యోగ నిర్వహించ వలసిన ప్రదేశాన్ని పరిశీలించడమైనది.

## ఆటోను ఢీకొన్న జీపు : ఒకరి మృతి

### మృతుడు టిడిపి క్రియాశీల కార్యకర్త



**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** ఆటో తెలుగుని జీవనం సాగిస్తూ సేద తీరేందుకు నిలుచుకుని ఉన్న ఆటో ను జీపు ఢీకొన్న సంఘటనలో టిడిపి క్రియాశీల కార్యకర్త మేడూరీ వెంకటేష్ మృతి చెందారు. వివరాల్లోకి వెళితే 4వ తేదీ రాత్రి పెనగలూరు మండలం ఓబిలి క్రాస్ దగ్గర జీపు ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఓదేటివారిపల్లె గ్రామ నివాసి తెలుగు దేశం పార్టీ క్రియాశీలక సభ్యుడు మేడూరి వెంకటేష్ మృతి చెందారు.రాజంపేటలో ఒక వివాహానికి హాజరైతిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడు వెంకటేష్ ని రాజంపేటలోని ఓం ప్రైవేటు ఆసుపత్రికితరలించగాఅప్పటికే మరణించారని వైద్యులు ధృవీకరించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## డీసీఎంఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి : యర్రగుండ్ల జయప్రకాశ్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు కూటమి ప్రభుత్వంలో డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమితులైన నూతన అధ్యక్షుడు యర్రగుండ్ల జయప్రకాశ్ జయప్రకాష్ శనివారం ఉదయం 11:00 గంటలకు కడప రాయచోటి రోడ్డులోని మాధవి కన్వెన్షన్ సెంటర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించబడుతోంది. ఈ వేడుకకు విచ్చేసి ఆశీర్వదించాల్సిందిగా ప్రజలందరినీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్టీ రైల్వే కోడూరు ఇన్‌చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు ఓబులువారిపల్లి మండలం ముక్కవారిపల్లి ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుకుంటున్నాము.

